నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

మహబూబ్‌నగర్

నారాయణపేట

శుక్రవారం 3 నవంబర్ 2023
FRIDAY, NOVEMBER 3, 2023

MAHABUBNAGAR
NARAYANPET

పేజీలు : 12
PAGES


అసెంబ్లీ ఎన్నికల్లో నామినేషన్ల స్వీకరణకు వేళైంది. శుక్రవారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్నది. ఈ నేపథ్యంలో నామినేషన్ల పర్వం మొదలు కానున్నది. 9వ తేదీన దివ్యమైన ముహూర్తం ఉండడంతో ఆ రోజు పెద్ద ఎత్తున వేసేందుకు ఫిక్స్ అయ్యారు. అభ్యర్థుల జాతక బలం మేరకు తేదీలు, టైం మేరకు మంచి ఘడియలు చూసుకుంటున్నారు. మరికొందరు సెంటిమెంట్ ప్రకారం వేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. ఒక్కొక్కరూ నాలుగైదు సెట్లు దాఖలు చేసే అవకాశం ఉన్నది. 10 వరకు స్వీకరించి.. 13న పరిశీలన చేసి, 15వ తేదీ వరకు ఉపసంహరణకు ఈసీ గ డువు విధించింది. 30న పోలింగ్, డిసెంబర్ 3న కౌంటింగ్ ప్రక్రియ కొనసాగనున్నది. ఇప్పటికే ఆయా నియోజకవర్గాలకు ఈవీఎంలు చేరగా.. ఆయా జిల్లాల కలెక్టర్లు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం 3,021 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు అధికారులు గత ఎన్నికలకంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 517 పోలింగ్ కేంద్రాలు (107 సమస్యాత్మకం), నాగర్‌కర్నూల్‌లో 817 (276 సమస్యాత్మకం), వనపర్తిలో 541 (302 సమస్యాత్మకం), నారాయణపేటలో 553 (212 సమస్యాత్మకం), జోగుళాంబ గద్వాల జిల్లాలో 593 పోలింగ్ కేంద్రాలు (306 సమస్యాత్మకం) ఏర్పాటు చేశారు. ఇకపై అభ్యర్థులు ఖర్చు చేసే ప్రతి పైసా , లెక్కా పత్రమంతా అధికారుల చేతుల్లోనే ఉండనున్నది.

- మహబూబ్‌నగర్, నవంబర్ 2
(నమస్తే తెలంగాణ ప్రతినిధి)

# నామినేషన్లకు వేళాయే..

- నియోజక వర్గాలకు చేరిన ఈవీఎంలు
- సర్వం సిద్ధం చేసిన ఆయా జిల్లాల కలెక్టర్లు
- అభ్యర్థుల లెక్కాపత్రమంతా ఇక ఆఫీసర్ల చేతుల్లో..

వివరాలు 4లో..

- నేడు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల
- అభ్యర్థుల నామినేషన్ల దాఖలు షురూ..
- స్వీకరించనున్న రిటర్నింగ్ ఆఫీసర్లు
- 10 వరకు స్వీకరణ.. 13న పరిశీలన
- 15న ఉపసంహరణకు గడువు
- 9న నామినేషన్లకు శుభ ముహూర్తం
- 30న పోలింగ్.. డిసెంబర్ 3న ఫలితాలు






మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను భుజాలపై ఎత్తుకున్న కోటకదిర గ్రామస్తులు

## కాంగ్రెస్ హయాంలో ప్రగతి శూన్యం

8

- 11 ఏండ్లు అధికారమిస్తే ఏం చేశారు..?
- ఈసీకి ఫిర్యాదు చేసి రైతుబంధు అడ్డుకున్నరు..
- ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్



మ్యానిఫెస్టో కరపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

## ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు

- బీఆర్‌ఎస్ హయాంలోనే అభివృద్ధి
- అధికారంలోకి వచ్చిన వెంటనే మ్యానిఫెస్టో అమలు
- భారీ మెజార్టీని అందించండి : జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

8

## కాంగ్రెస్,బీజే పీలను తరిమికొట్టాలి

- సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష
- 6న సీఎం సభను జయప్రదం చేయాలి
- మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

8



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

ఆచార్యపూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి



## గ్రామాల రూపురేఖలు మార్చాం

- వీరన్నగుట్టపైకి రోడ్డు ఏర్పాటు చేస్తా..
- కాంగ్రెస్‌కు ఓటేస్తే పథకాలన్నీ బంద్
- పార్టీలకతీతంగా పని చేస్తున్నాం : పేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

వివరాలు 8లో..

## ఆరు గ్యారెంటీలు ఉత్తమాటే..

- మోసం చేసేందుకు ప్రజాక్షేత్రంలోకి వస్తున్న కాంగ్రెస్ నేతలు
- పగటికలలు కంటున్న ప్రతిపక్షాలు
- అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి
- దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

8



కారు గుర్తుకు ఓటేయాలని ఆటోలో వెళ్తున్న మహిళలను కోరుతున్న ఎమ్మెల్యే ఆల